
**అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వ సందేశములో రెండవ సలహాదారులు



# ప్రేమ తరువాత, ఏమిటి?

“ప్రేమ సువార్త యొక్క ముఖ్యమైన సారము”[1] అని మన ప్రియమైన ప్రవక్త, అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ బోధించారు.

ప్రేమ చాలా ముఖ్యమైనది కనుక యేసు దానిని “మొదటిది మరియు గొప్ప ఆజ్ఞ” అని పిలిచాడు మరియు శాసనము యొక్క మిగిలిన ప్రతీ అంశము మరియు ప్రవక్తల మాటలు దానిపై ఆధారపడియున్నవని చెప్పాడు.[2]

ప్రేమ సంఘములో మనము చేయు సమస్తమునకు ప్రధానమైన ప్రేరణ. యేసు క్రీస్తు యొక్క శిష్యులుగా మనము భాగము కలిగియున్న ప్రతీ కార్యక్రమము, ప్రతీ సమావేశము, ప్రతీ క్రియ, ఈ లక్షణమునుండి ఉద్భవించాలి—ఏలయనగా “క్రీస్తు యొక్క శుద్ధమైన ప్రేమ,” దాతృత్వము లేకుండా, మనము శూన్యము.[3]

ఒకసారి మన మనస్సు మరియు హృదయముతో దీనిని అర్ధము చేసుకొన్నాక, ఒకసారి దేవుని కొరకు మరియు మన పొరుగువారి కొరకు మన ప్రేమను ప్రకటించాక—తరువాత ఏమిటి?

ఇతరుల కొరకు కనికరము మరియు ప్రేమను భావించుట సరిపోతుందా? దేవుని కొరకు మరియు మన పొరుగువారి కొరకు మన ప్రేమను ప్రకటించుట దేవునికి మన బాధ్యతను తృప్తిపరుస్తుందా?

**ఇద్దరు కుమారుల ఉపమానము**

యెరూషలేములో దేవాలయము వద్ద, యూదుల ప్రధాన యాజకులు మరియు పెద్దలు ఆయన మాటలందు తప్పు పట్టటానికి యేసును చేరుకున్నారు. అయినప్పటికిని, రక్షకుడు, ఒక వృత్తాంతము చెప్పుట ద్వారా వారిపై బల్లలను త్రిప్పివేసాడు.

“ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి,” ఆయన ప్రారంభించాడు. తండ్రి మొదటివాని యొద్దకు వచ్చి—కుమారుడా, నేడు పోయి ద్రాక్షతోటలో పని చేయుమని చెప్పగా. వాడు—పోను అని యుత్తరమిచ్చెను గాని, పిమ్మట మనస్సు మార్చుకొని పోయెను.”

తండ్రి రెండవవాని యొద్దకు వచ్చి పోయి ద్రాక్షతోటలో పనిచేయమని అతడిని అడిగెను. రెండవ కుమారుడు, తాను వెళతానని అతడికి అభయమిచ్చును, కాని అతడు ఎన్నడూ వెళ్ళడు.

అప్పుడు రక్షకుడు యాజకులు మరియు పెద్దల వైపు తిరిగి అడిగెను, “ఈ ఇద్దరి కుమారులలో ఎవడు తండ్రి యిష్టప్రకారము చేసాడు?”

పోను అని చెప్పాడు కాని మనస్సు మార్చుకొని వెళ్ళి ద్రాక్షతోటలో పని చేసిన—మొదటి కుమారుడని వారు అంగీకరించాల్సి వచ్చింది.[4]

ఒక ముఖ్యమైన సూత్రమును నొక్కి చెప్పుటకు రక్షకుడు ఈ వృత్తాంతమును ఉపయోగించాడు—అది ఆజ్ఞలను పాటించువారు దేవుని నిజముగా ప్రేమించువారు.

బహుశా అందుకే యేసు జనులను పరిసయ్యుల మాటలను విని అనుసరించమని జనులను అడిగియుండవచ్చు, కాని వారి మాదిరి అనుసరించమని కాదు.5 ఈ మతపరమైన బోధకులు మాట్లాడిన దానిని నడవలేదు. వారు మతము గురించి మాట్లాడుటను ఇష్టపడ్డారు, కాని విచారకరంగా వారు దాని సారమును కోల్పోయారు.

**క్రియలు మరియు మన రక్షణ**

ఆయన శిష్యులకు రక్షకుని యొక్క చివరి పాఠములలో ఒకటి, చివరి తీర్పు గురించి ఆయన వారితో మాట్లాడాడు. దుష్టులు మరియు నీతిమంతులు వేరు చేయబడతారు. మంచివారు నిత్య జీవమును వారసత్వముగా పొందుతారు; దుష్టులు నిత్య శిక్షకు అప్పగించబడతారు.

రెండు గుంపుల మధ్య తేడా ఏమిటి?

క్రియ ద్వారా వారి ప్రేమను రుజువు చేసిన వారు రక్షించబడ్డారు. చేయనివారు నిందించబడతారు.[6] యేసు క్రీస్తు యొక్క సువార్తకు, దాని విలువలు మరియు సూత్రములకు నిజమైన పరివర్తన మరియు మన అనుదిన జీవితాలలో మన క్రియల ద్వారా సాక్ష్యమివ్వబడును.

ముగింపులో, దేవుడు మరియు పొరుగువారి కొరకు ప్రేమను ప్రకటించుట మాత్రమే ఉన్నతస్థితి కొరకు మనల్ని అర్హులుగా చేయదు. ఏలయనగా, యేసు బోధించినట్లుగా, "ప్రభువా, ప్రభువా, అని పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును."[7]

**ప్రేమ తరువాత కలిగేది ఏమిటి?**

"ప్రేమ తరువాత, ఏమిటి?" ప్రశ్నకు జవాబు సరళమైనది మరియు తిన్ననిది కావచ్చు. మనము రక్షకుని నిజముగా ప్రేమించిన యెడల, మనము ఆయనకు మన హృదయాలను వంచి మరియు తరువాత శిష్యత్వము యొక్క మార్గములో నడుస్తాము. మనము దేవుని ప్రేమించినప్పుడు, మనము ఆయన ఆజ్ఞలను పాటించుటకు ప్రయాసపడతాము.[8]

మనము మన పొరుగువారిని నిజముగా ప్రేమించిన యెడల, మనము "పేదవారు మరియు అవసరతలో ఉన్నవారికి, రోగులు మరియు బాధింపబడిన వారికి"[9] సహాయపడుటకు మనల్ని మనము విస్తరించుకుంటాము. ఈ నిస్వార్థమైన కనికరముగల క్రియలు మరియు సేవ చేయు వారు,[10] యేసు క్రీస్తు యొక్క శిష్యులు.

ఇదే ప్రేమ తరువాత వచ్చేది.

ఇది యేసు క్రీస్తు యొక్క సువార్త సారము.

**వివరణలు**

1. Thomas S. Monson, "Love—the Essence of the Gospel," Liahona, May 2014, 91.
2. మత్తయి 22:36–40 చూడుము.
3. మొరోనై 7:46–47 చూడుము.
4. మత్తయి 21:28–32 చూడుము.
5. మత్తయి 23:3 చూడుము.
6. మత్తయి 25:31–46 చూడుము.
7. మత్తయి 7:21.
8. యోహాను 14:15 చూడుము.
9. సిద్ధాంతము మరియు నిబంధనలు 52:40.
10. మోషైయ 18:8–9 చూడుము.

---

ఈ సందేశము నుండి బోధన

వారి క్రియల ద్వారా ఆయన కొరకు మరియు ఇతరుల కొరకు తమ ప్రేమను చూపు వారిని యేసు క్రీస్తు యొక్క నిజమైన శిష్యులుగా అధ్యక్షులు ఉక్‌డార్ఫ్ నిర్వచిస్తున్నారు. "మనము రక్షకుని నిజముగా ప్రేమించిన యెడల, మనము మన హృదయాలను ఆయనకు వంచి, శిష్యత్వము యొక్క మార్గములో నడుస్తాము," అని ఆయన మనకు బోధిస్తున్నారు. శిష్యత్వము యొక్క మార్గములో నడుచుటకు ప్రేమ ఏవిధాలుగా వారిని ప్రేరేపించిందో మీరు బోధించువారిని అడుగుటకు ఆలోచించుము. అదేవిధంగా వారితో మీ అనుభవాలను మీరు పంచుకొనగలరు. ఎక్కువ దాతృత్వము మరియు ప్రేమయందు పని చేయుటకు బలము కొరకు ప్రార్థించమని వారి అడుగుటకు మీరు ఆలోచించవచ్చు.

యువత

## ఆజ్ఞలను పాటించుట మరియు ఇతరులను ప్రేమించుట

ప్రేమ గురించి మనము ఆలోచించినప్పుడు, మనస్సులోనికి తరచుగా వచ్చు మొదటి విషయాలు, ప్రేమ చిత్రాలు, చాక్లెట్, మరియు పువ్వులు. కాని ప్రేమ–నిజమైన ప్రేమ—చాలా లోతైనది మరియు దానికంటె చాలా ఎక్కువ నిస్వార్థమైనది. యేసు క్రీస్తు

మన కొరకు జీవించారు మరియు మన కొరకు చనిపోయారు ఎందుకనగా మన కొరకు ఆయన ప్రేమ వలన. వాస్తవానికి, రెండు గొప్ప ఆజ్ఞలు, దేవుని ప్రేమించుట మరియు ప్రతిఒక్కరిని ప్రేమించుట (మత్తయి 22:36–40 చూడుము). కాని మనము వారిని ప్రేమిస్తున్నామని ఇతరులకు ఎలా చూపగలము?

తన తండ్రి కొరకు పనిచేయు ఒకరు, మరియు పనిచేయని ఒకరు, ఇద్దరు కొడుకులను గూర్చి క్రీస్తు యొక్క ఉపమానమును అధ్యక్షులు ఉక్‌డార్ఫ్ పంచుకొన్నారు. తన తండ్రికి విధేయుడైన కుమారుడు మాత్రమే ఆయనను నిజముగా ప్రేమించాడని రక్షకుడు ప్రత్యేకించి చూపాడు. అదేవిధంగా, మనము దేవుని ఆజ్ఞలకు విధేయులమైనప్పుడు, మనము ఆయనను ప్రేమిస్తున్నామని మరియు ఆయన వద్దకు తిరిగి వెళ్ళాలని కోరుచున్నామని చూపుచున్నాము.

కాని మనము ప్రతీ ఒక్కరిని ప్రేమిస్తున్నామని మనము ఎలా చూపగలము? అధ్యక్షులు ఉక్‌డార్ఫ్ దానిని కూడ వివరించారు: "మన పొరుగువారిని మనము నిజముగా ప్రేమించిన యెడల, "పేద వారికి మరియు అవసరతగల వారికి, రోగులు మరియు బాధింపబడిన వారికి," సహాయపడుటకు మనల్ని మనం విస్తరించుకొంటాము.' ఏలయనగా ఈ నిస్వార్థమైన కనికరము మరియు సేవగల క్రియలను చేయువారు, వీరే యేసు క్రీస్తు యొక్క శిష్యులు."

కనుక తదుపరిసారి మీ తల్లి, తండ్రి, సహోదరులు, లేక ఒక స్నేహితుని చూసినప్పుడు, వారి కొరకు మీ ప్రేమను చూపుటకు వారికి సేవ చేయుట గురించి ఆలోచించుము. అది వారిని మరియు మిమ్మల్ని సంతోషముగా ఉంచుట మాత్రమే కాదు, కాని అది మీ పరలోకమందున్న తండ్రిని కూడ సంతోషముగా చేయును.

## ప్రేమ

### ప్రేమ చూపించుట

యేసు ఒక తండ్రి మరియు అతడి ఇద్దరి కుమారుల వృత్తాంతమును తెలియచేసాడు. తండ్రి ఒక ద్రాక్షతోటలో పనిచేసాడు మరియు తన ఇద్దరి కుమారులను సహాయపడమని అడిగాడు. మొదటి కుమారుడు మొదట పోనని చెప్పాడు కాని తరువాత ద్రాక్షతోటలో సహాయపడుటకు వచ్చాడు. రెండవ కుమారుడు సహాయపడతానని చెప్పాడు, కాని తరువాత అతడు ఎన్నడూ చేయలేదు. విధేయుడిగా ఉండుట ద్వారా మొదటి కుమారుడు తన తండ్రి కొరకు ఎక్కువ ప్రేమను చూపాడని యేసు బోధించాడు.

© 2016చే Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/16. అనువాద ఆమోదము6/16.
Translation of *First Presidency Message, September 2016* యొక్క అనువాదము. Telugu. 12869 421

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# మాతా పితృత్వము ఒక పరిశుద్ధమైన బాధ్యత

ప్రార్థనాపూర్వకముగా ఈ అంశాలను చదివి, ఏవి పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకండి. "కుటుంబము: లోకమునకు ఒక ప్రకటన" అర్థము చేసుకొనుట దేవునియందు మీ విశ్వాసాన్ని వృద్ధిచేసి, దర్శించి బోధించుట ద్వారా మీరు కావలికాయు వారిని ఏవిధంగా దీవించును? ఎక్కువ సమాచారము కొరకు, *reliefsociety.lds.org* దర్శించండి.

మన పరలోక తండ్రి ప్రేమగల వాతావరణములో సరియైన సూత్రములను బోధించుటకు మనకు సహాయపడుటకు కుటుంబాలను స్థాపించాడు. అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ చెప్పారు: "మీ బిడ్డను పొగడుము మరియు హత్తుకొనుము; 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను' ఎక్కువగా చెప్పుము; ఎల్లప్పుడు మీ కృతజ్ఞతలు తెలుపుము. ఒక వ్యక్తిని ప్రేమించుట కంటె ఒక సమస్య పరిష్కరించుట ఎక్కువ ముఖ్యమైనదిగా చేయకుము."[1]

సుసాన్ డబ్ల్యు. టాన్నర్, మాజీ యువతుల ప్రధాన అధ్యక్షురాలు బోధించారు: "మన పరలోకమందున్న తండ్రి మనము అనుసరించాల్సిన మాదిరిని రుజువు చేసారు. ఆయన మనల్ని ప్రేమిస్తున్నాడు, మనకు బోధిస్తున్నాడు, మనతో ఓపికగా ఉన్నాడు, మరియు మన స్వతంత్రను మనకు అప్పగించారు. . . . కొన్నిసార్లు క్రమశిక్షణ అనగా, 'బోధించుట,' విమర్శతో తికమకబరచబడును. పిల్లలు — అదేవిధంగా అన్ని వయస్సుల జనులు —లోపము వెదకుట కంటె ఎక్కువగా ప్రేమ మరియు ప్రోత్సాహము నుండి ప్రవర్తన మెరుగుపరచుకొంటారు."[2]

"మనము విశ్వాసముగా కుటుంబ ప్రార్థన, లేఖన అధ్యయనము, కుటుంబ గృహ సాయంకాలము, యాజకత్వ దీవెనలు మరియు సబ్బాతు దినమును ఆచరించుటను చేసిన యెడల," "మన పిల్లలు . . . కష్టమైన లోకములో వారికి ఏమి జరిగినప్పటికిని, పరలోకములో నిత్య గృహము కొరకు సిద్ధపడతారు,"[3] అని పన్నెండుమంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ క్వెంటిన్ ఎల్. కుక్ చెప్పారు.

### అదనపు లేఖనాలు

1 నీఫై 8:37; 3 నీఫై 22:13; సిద్ధాంతము మరియు నిబంధనలు 93:40; 121:41

### జీవించుచున్న వృత్తాంతములు

"నా చిన్న మనుమలలో, ఒకరు నా దగ్గరకు వచ్చి ముడుచుకొని పడుకొన్నప్పుడు, నేను వార్తా పత్రికను చదువుచున్నాను," పన్నెండు మంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ రాబర్ట్ డి. హేల్స్ పంచుకొన్నారు. "నేను చదువుచున్నప్పుడు, నేపథ్యములో అతడి మధురమైన స్వరము మాట్లాడుటను వినుటకు నేను సంతోషించాను. కొన్ని క్షణాల తరువాత, అతడు నాకు మరియు కాగితము మధ్య అతడు తనను తాను త్రోసుకొనివచ్చినప్పుడు నా ఆశ్చర్యమును ఊహించుము. అతడి చేతులతో నా ముఖమును తీసుకొని మరియు తన ముక్కును నా ముక్కును ఒత్తి, అతడు అడిగాడు, 'తాత! నీవు అక్కడ ఉన్నావా?'

" . . . అక్కడ ఉన్నావా అనగా మన యువత యొక్క హృదయాలను గ్రహించుట మరియు వారితో అనుసంధానించబడుట అని అర్థము. మరియు వారితో అనుసంధానించబడుట అనగా వారితో మాట్లాడుట మాత్రమే కాదు కాని వారితో విషయాలను చేయుట. . . .

"మనము బోధించు క్షణములను ప్రణాళిక చేయాలి మరియు ఉపయోగించుకోవాలి. . . .

" . . . నా యౌవనములో బోధించబడిన క్షణములను నేను ఎక్కువగా గుర్తించేకొలది, ప్రత్యేకంగా నా తల్లిదండ్రులచేత దయచేయబడినవి, నా జీవితమును రూపించినవి మరియు నేను ఎవరో నన్ను నిర్మించింది."[4]

### వివరణలు

1. Thomas S. Monson, "Love at Home—Counsel from Our Prophet," *Liahona,* Aug. 2011, 4.
2. Susan W. Tanner, "Did I Tell You … ?" *Liahona,* May 2003, 74.
3. Quentin L. Cook, "The Lord Is My Light," *Liahona,* May 2015, 64.
4. Robert D. Hales, "Our Duty to God: The Mission of Parents and Leaders to the Rising Generation," *Liahona,* May 2010, 96, 95.

**_దీనిని పరిగణించండి_**

ప్రేమ యొక్క భాష మరియు మాదిరి ద్వారా సువార్త శ్రేష్ఠముగా ఎందుకు బోధించబడును?

© 2016చే Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/16.
అనువాద ఆమోదము6/16. Translation of *Visiting Teaching Message, September 2016* యొక్క అనువాదము. Telugu. 12869 421